హోసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం

పెట్టుబడిదారుల సదస్సులో సీఎం స్టాలిన్

నా నిర్ణయాలు...
దీర్ఘకాలిక ప్రయోజనాలు

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్టాలిన్ అంటేనే 'మేన్ ఆఫ్ స్టీల్' అనేలా తాను తీసుకునే నిర్ణయాలన్నీ దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే విధంగానే ఉంటాయని, అంతే కాకుండా కార్యసాధనలో తనకు పట్టుదల ఎక్కువేనని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. చేందుకు దేశవిదేశాల నుండి పారిశ్రామికవేత్తలు వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోనే 5లక్షల చదరపుటడుగుల విస్తీర్ణంలో రూ.400 కోట్లతో ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇటీవల జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో పర్యటించి రూ.15,516 కోట్ల మేర విదేశీ పెట్టుబడులను సమీకరించగలిగానని, ఆ సంతోషంతోనే హోసూరులో రుల సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం 53 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఆ ప్రకారం ప్రముఖ కంపెనీలు రూ.23,303.15 కోట్ల మేరకు పెట్టుబడులతో కొత్త ఫ్యాక్టరీలు నెలకొల్పి 44,870 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఎంఎస్ఎంఈ శాఖ ఆధ్వర్యంలో



ఒప్పందం కుదుర్చుకున్న సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి స్టాలిన్, మంత్రులు టీఆర్బీ రాజా, చక్రపాణి తదితరులు

హోసూరులో గురువారం ఉదయం జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కృష్ణగిరి జిల్లా హోసూరు వద్ద 2వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నెలకొల్పనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. గతంలో హోసూరు చిన్న వాణిజ్య నగరంగా ఉండేదని, ప్రస్తుతం ఈ నగరంలో ఫ్యాక్టరీలు ప్రారంభిం పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సదస్సులో రూ.26వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేలా పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవటం సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా ఎనిమిదివేల మందికి ఉపాధి కలిగించేలా రూ.1600 కోట్లతో చేపట్టనున్న నాలుగు పథకాలకు శంకుస్థాపన చేయడం కూడా సంతోషకరమన్నారు. గత నాలుగున్నరేళ్లలో తమ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల్లో 77 శాతం మేర కొత్త కర్మాగారాలు ఏర్పాటయ్యాయని, ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల్లో విస్తరణ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

92 ఒప్పందాలు... రూ.24,307కోట్ల పెట్టుబడులు...

ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహక, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో హోసూరులో నిర్వహించిన పెట్టుబడిదా రూ.10003.85 కోట్లతో 4483 మందికి ఉపాధి కల్పించేలా 39 ఒప్పందాలు కూడా కుదిరాయి. ఈ మొత్తం 24,307 కోట్ల పెట్టుబడులతో 92 ఒప్పందాలతో 49,353 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. అనంతరం గురువారం సాయంత్రం డెల్టా ఎలక్ట్రానిక్స్ సంస్థ న్యూ డెల్టా స్పాట్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా స్టాలిన్ ప్రారంభించారు.

మదురైలో కుండపోత
స్తంభించిన జనజీవనం

కుండపోత వర్షానికి జలమయమైన రహదారులు





చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మదురైలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. తల్లాకుళం, కోపుదూరు, మూండ్రుమావడి, కడచ్చనేందల్, ఒత్తకడై, మాట్టుతావని, అన్నానగర్, గోరీపాళయం, సింహక్కల్, పెరియార్ బస్టాండు తదితర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఇదే విధంగా పశుమలై, తిరుప్పరంకుండ్రం, తిరునగర్, తనక్కన్‌కుళం, తిరుమంగళంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు చేరింది. కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ విభాగం పోలీసులు వర్షం కారణంగా ఏర్పడిన ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని మదురై ఎంపీ వెంకటేశన్ తన ఎక్స్‌పేజీలో ఆరోపించారు.

17 వరకు మోస్తరు వర్షాలు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఈ కారణంగా, ఉత్తర తమిళనాడులోని పలు ప్రాంతాలు, దక్షిణ తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్‌ల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. అలాగే, ఉరుములు, పిడుగులతో కూడిన ఈదురుగాలులు 30 నుంచి 40 కి.మీ వేగంతో వీచే అవకాశముందని తెలిపింది. కడలూరు, విల్లుపురం, కళ్లకుర్చి, తిరువణ్ణామలై, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, పుదుకోట, శివగంగ, మైలాడుదురై, నాగపట్టణం జిల్లాల్లో ఒకటి, రెండు ప్రాంతాలు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో శుక్రవారం నుంచి ఈ నెల 17వ తేది వరకు భారీవర్షం కురిసే అవకాశముందని తెలిపింది. అదే సమయంలో, శుక్రవారం నుంచి ఈ నెల 15వ తేది వరకు రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2-3 డిగ్రీల మేర వరకు పెరిగే అవకాశముంది. రాజధాని నగరం చెన్నై, శివారు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతంగా ఉంటూ, కొన్ని ప్రాంతాల్లో మెరుపులు, ఉరుములతో కూడి తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని, పగటి ఉష్ణోగ్రత 33-34 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.



14న రాష్ట్రానికి
నిర్మలా సీతారామన్

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 14న నగరానికి రానున్నారు. ఇటీవల జీఎస్టీ విధానంలో మార్పులు చేస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో పలు నిత్యావసర సరకుల ధరలు తగ్గే అవకాశముంది. ఈ క్రమంలో, నగరంలో ఈ నెల 14వ తేది జీఎస్టీ తగ్గింపు సమాచారం ప్రజలకు తెలియజేసేలా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభినందించనున్నారు. ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరానికి రానున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

కూటమిపై ఆరా... : నిర్మల సీతారామన్ రాష్ట్ర బీజేపీ నాయకులతో సమావేశమై, అన్నాడీఎంకే-బీజేపీ కూటమిపై చర్చించనున్నట్లు సమాచారం. కూటమి నుంచి ఓపీఎస్, టీటీవీ దినకరన్ వైదొలిగిన నేపథ్యంలో, ప్రస్తుతం మాజీ మంత్రి సెంగోట్టయన్‌కు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ వెళ్లిన సెంగోట్టయన్, కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మాలా సీతారామన్‌ను కలుసుకున్నారు. ఈ వ్యవహారంపై కూడా నిర్మలమ్మ పార్టీ నేతలతో చర్చించనున్నట్లు సమాచారం.

డీఎంకే పాలనలో
ధరాఘాతం

● మడత్తుకుళం రోడ్‌షోలో ఈపీఎస్ ధ్వజం

ప్యారీస్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో డీఎంకే 52 నెలల పాలనలో ధరలు ఆకాశాన్నంటాయని, మరోవైపు అప్పుల ఊబిలో రాష్ట్రం కొట్టుమిట్టాడుతోందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ధ్వజమెత్తారు. 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో ఈపీఎస్ ప్రారంభించిన ప్రచార యాత్ర గురువారం తిరుప్పూర్ జిల్లా మడత్తుకుళం చేరుకుంది. మాజీమంత్రి ఎస్పీ వేలుమణి, పార్టీ జిల్లా నిర్వాహకులు సి.మహేంద్రన్, బీజేపీ నిర్వాహకులు ఆహ్వానించి ఆయనకు హిందూ, ముస్లిం, క్రైస్తవ మెమెంటోను బహూకరించారు. అనంతరం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో ఈపీఎస్ మాట్లాడుతూ, గత అన్నాడీఎంకే ప్రభుత్వం అమలుపరిచిన పథకాలను 2021లో అధికారంలోకి వచ్చిన డీఎంకే ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ 52నెలల డీఎంకే పాలనలో పన్నులు పెంచడంతో పాటు విద్యుత్, బస్సు ఛార్జీలను పెంచి ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపారని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే పేదలకు రూ.లక్ష విలువైన కాంక్రీట్ ఇళ్లు ఉచితంగా కట్టిస్తామని, డీఎంకే ప్రభుత్వం అటకెక్కించిన పథకాలను పునప్రారంభిస్తామని, అమరావతి సహకార చక్కెర ఫ్యాక్టరీని పునప్రారంభిస్తామని, అలాగే అమరావతి ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామన్నారు. తిరుప్పూర్, కరూర్ తదితర జిల్లాల రైతుల కోరిక మేరకు అమరావతి అప్పర్ డ్యాం నిర్మాణానికి చర్యలు చేపడతామని ఈపీఎస్ హామీ ఇచ్చారు.


ఈపీఎస్ సభకు హాజరైన అన్నాడీఎంకే-బీజేపీ కార్యకర్తలు

రెండు నెలల్లో ఇమ్మానుయేల్ శేఖరన్
మణిమండపం ప్రారంభం

● డిప్యూటీ సీఎం ఉదయనిధి


మంత్రులతో కలిసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం - ఇమ్మానుయేల్ శేఖరన్ సమాధి వద్ద కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులర్పిస్తున్న సెల్వపెరుంతగై



ప్యారీస్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రామనాథపురం జిల్లా పరమకుడిలో రూ.3కోట్లతో నిర్మిస్తున్న స్వాతంత్ర సమరయోధుడు ఇమ్మానుయేలు శేఖరన్ మణిమండపాన్ని మరో రెండు నెలల్లో ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం ఉదయనిధి పేర్కొన్నారు. పరమకుడిలో గురువారం ఇమ్మానుయేల్ శేఖరన్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మారక మందిరంలో రాష్ట్ర మంత్రులు తంగం తెన్నరసు, కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, మూర్తి, రాజకన్నప్పన్, డీఎంకే ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి నివాళులర్పించిన అనంతరం ఉదయనిధి మీడియాతో మాట్లాడారు. సమాజంలో అనగారిన వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు ఇమ్మానుయేల్ శేఖరన్‌కు మరింత గుర్తింపు కలుగజేసేలా ప్రభుత్వం తరుఫున నిర్మిస్తున్న మణిమండపం పనులు ప్రస్తుతం దాదాపు 95శాతం పూర్తయ్యాయని, తుది విడతగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని, త్వరలోనే అన్ని పనులు పూర్తిచేసి మరో రెండు నెలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

అన్నాడీఎంకే-పీఎంకేలో చీలికలకు బీజేపీనే కారణం...


రాష్ట్రంలో అన్నాడీఎంకే-పీఎంకే పార్టీల్లో చీలికలకు బీజేపీ కారణమని, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) అధ్యక్షుడు సెల్వపెరుంతగై విమర్శించారు. పరమకుడిలో సమరయోధుడు ఇమ్మానుయేల్ శేఖరన్ సమాధి వద్ద టీఎన్‌సీసీ తరుపున సెల్వపెరుంతగై నివాళులర్పించారు. టీఎన్‌సీసీ మాజీ అధ్యక్షుడు ఎస్ తిరునావుక్కరసన్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం సెల్వపెరుంతగై మీడియాతో మాట్లాడుతూ, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలో ఉన్న సమయంలో ఇమ్మానుయేల్ శేఖరన్ పేరుతో పోస్టల్ స్టాంప్ విడుదలైందని, ఆ మహనీయుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేశారని కొనియాడారు. రాష్ట్రంలో ఇటీవల కాలంలో అన్నాడీఎంకే-పీఎంకే పార్టీల్లో చీలికలు ఏర్పడటానికి బీజేపీ కారణమని, కమలనాథులు ఎక్కడ కాలుపెట్టినా ఆ ప్రాంతం సర్వనాశనమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆధిపత్యం కోసం ప్రచ్ఛన్నయుద్ధం

● పీఎంకే నుండి అన్బుమణి తొలగింపు ● పార్టీని నాశనం చేశాడంటూ రాందాస్ ఆగ్రహం


డాక్టర్ రాందాస్

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే)పై ఆధిపత్యం కోసం ఆ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్, పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అన్బుమణి మధ్య తొమ్మిది నెలలుగా సాగుతున్న ప్రచ్ఛన్నయుద్ధం గురువారం ఉదయం కొత్త మలుపు తిరిగింది. అన్బుమణిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తున్నట్లు రాందాస్ ప్రకటించారు. అన్బుమణితో పార్టీ పరంగా ఎవరూ ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని, ఈ ఆదేశాన్ని ఉల్లంఘిస్తే వారిని కూడా పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు. అన్బుమణి నగరంలోనూ, రాందాస్ దిండివనంలోని తన నివాసం తైలాపురం గార్డెన్‌లోనూ పార్టీ వ్యవహారాలు జరుపుతున్నారు. పార్టీ అధ్యక్షపదవి నుంచి తప్పుకుంటే పార్టీ కార్యాచరణ అధ్యక్షుడిగా నియమిస్తానని రాందాస్ ప్రకటించినప్పటికీ అన్బుమణి పట్టించుకోకుండా పోటీగా సమావేశాలు జరుపుకుంటూ, పాదయాత్రలు నిర్వహిస్తూ సాగుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణా కమిటీ 19న రాందాస్ అధ్యక్షతన సమావేశమై అన్బుమణికి నోటీసులిచ్చింది. అందులో పార్టీకి వ్యతిరేకంగా అన్బుమణి వ్యవహరిస్తున్నారంటూ 16 రకాల ఆరోపణలు చేశారు. ఆ నోటీసుకు ఆగస్టు 31లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఆ నోటీసుపై అన్బుమణి స్పందించకపోవటంతో మరో 10 రోజులపాటు గడువిచ్చారు.


అన్బుమణి

అయినప్పటికీ అన్బుమణి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో అన్బుమణిని పార్టీ సభ్యత్వం నుండి తొలగిస్తున్నట్లు రాందాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా తైలాపురం గార్డెన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు దశాలపాటు కంటికి రెప్పలా కాపాడిన పార్టీని నాశనం చేసేందుకు అన్బుమణి కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు. తనను కలుసుకునేందుకు పలుమార్లు ప్రయత్నించినట్లు అన్బుమణి చెబుతున్నదంతా అబద్ధమన్నారు. అన్బుమణి సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకోవడం మంచిదని, అదే సమయంలో పీఎంకేపై ఆధిపత్యం చెలాయించడానికి అనుమతించే ప్రసక్తే లేదని రాందాస్ తేల్చి చెప్పారు. ఇకపై అన్బుమణి తన పేరువెనుక రాందాస్ అనే పదాన్ని వాడకూడదని, అవసరమయితే తన ఇనిషియల్ ఆర్ వాడుకోవచ్చునని చెప్పారు. ఈ ఆదేశాలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు.

తొలగించే అధికారం లేదు...

ఇదిలా ఉండగా అన్బుమణిని పార్టీ సభ్యత్వం నుంచి తొలగించే అధికారం పీఎంకే వ్యవస్థాపకుడైన రాందాస్‌కు లేనేలేదని పార్టీ ప్రచార కార్యదర్శి, సీనియర్ న్యాయవాది బాలు తెలిపారు. నగరంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నిబంధనల ప్రకారం పార్టీ వ్యవస్థాపకుడికి పార్టీలో నియామకాలు, తొలగింపులు చేసే అధికారం లేనేలేదన్నారు. పార్టీలో ఎవరినైనా తొలగించాలన్నా, నియమించాలన్నా సర్వసభ్య మండలి సమావేశం జరిపి తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సర్వసభ్యమండలి ద్వారా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన అన్బుమణి పదవీ కాలం వచ్చే యేడాది వరకూ ఉందని, కనుక ఆయనను తొలగించే అధికారం సర్వసభ్యమండలికే ఉంటుందే తప్ప ఇతరులెవరికీ లేదని స్పష్టం చేశారు. గత ఆగస్టు 9న మహాబలిపురంలో అన్బుమణి అధ్యక్షత జరిగిన సర్వసభ్యమండలి సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి పదవీ కాలాన్ని 2026 ఆగస్టు వరకు పొడిగిస్తూ తీర్మానం చేసి ఆమోదించారని, ఆ తీర్మానాలను కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా పంపామని, ఆ తీర్మానాలను తమ రికార్డుల్లో పొందుపరచుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం నుండి ధ్రువీకరణ పత్రం కూడా అందిందని బాలు తెలిపారు.

రేపటి నుంచి
విజయ్ యాత్ర



చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నాయకుడు, ప్రముఖ సినీ నటుడు విజయ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నెల 13 నుంచి రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు విజయ్ పర్యటనకు భద్రత కల్పించాలని కోరుతూ టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ఇటీవల డీజీపీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఆ వినతిపత్రంలో విజయ్ పర్యటించనున్న నియోజకవర్గాల వివరాలను పొందుపరిచారు. ఈ నెల 13న తన మొదటి విడత పర్యటనకు తిరుచ్చి సమీపంలోని శ్రీరంగం నుంచి విజయ్ శ్రీకారం చుట్టనున్నారు. 13న తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు నియోజకవర్గాలు, 20న నాగపట్టినం, తిరువారూరు, మైలాడుదురై, అక్టోబర్ 4, 5న కోవై, నీలగిరి, తిరుప్పూరు, ఈరోడ్, అక్టోబర్ 11న కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, 12న కాంచీపురం, వేలూరు, రాణిపేట నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అక్టోబర్ 25న సౌత్ చెన్నై, చెంగల్పట్టు, నవంబర్ 1న కృష్ణగిరి, ధర్మపురి, తిరుపత్తూరు, 8న తిరువణ్ణామలై, కళ్లకురిచ్చి, విల్లుపురం, 15న తెన్‌కాశి, విరుదునగర్, 22న కడలూరు, 29న శివగంగ, రామనాధపురం నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. డిసెంబర్ 6న తంజావూరు, పుదుకోట, 13న సేలం, నామక్కల్, కరూరు, 20న దిండుగల్, తేని, మదురై నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. విజయ్ తొలివిడత ప్రచార పర్యటనకు వారాంతపు సెలవుదినాలైన శని, ఆదివారాలను మాత్రమే ఎంపిక చేసుకోవటం విశేషం.

సమాచార దృష్టి

రేపు రేషన్ గ్రీవెన్స్

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆహార వస్తువుల సరఫరా, వినియోగదారుల భద్రత శాఖ ఆధ్వర్యంలో నగరంలో శనివారం రేషన్ గ్రీవెన్స్ జరుగనుంది. నగరం, శివారు ప్రాంతాల్లోని 19 మండల అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఈ గ్రీవెన్స్‌లో, రేషన్ కార్డుల్లో పేరు, చిరునామా మార్పు, కొత్త రేషన్ కార్డు తదితరాలకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు రేషన్ దుకాణాల్లో అందిస్తున్న సరుకుల నాణ్యత, తూనికల్లో తేడాలు తదితరాలపై వినియోగారులు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు.

రేపటి నుంచి ఇళ్ల వద్దకే రేషన్

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు, 70 ఏళ్లకు పైబడిన వారి ఇళ్లకే వెళ్లి రేషన్ సరుకులు అందించే కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఆ ప్రకారం, గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసీసీ) పరిధిలో ఈ నెల 13 నుంచి 16వ తేది వరకు దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించనున్నారు. ఆ ప్రకారం, మాధవరం, తేనాంపేట, కోడంబాక్కం, వలసరవాక్కం, అడయార్, పెరుంగుడి, షోలింగనల్లూర్ మండలాల్లో 13,14,15 తేదీలు, తిరువొత్తియూర్, మనలి, రాయపురం, తిరువిక నగర్, అంబత్తూర్, అన్నానగర్, ఆలందూర్ తదితర మండలాల్లో ఈ నెల 13 నుంచి 16వ తేది వరకు రేషన్ సరుకులు అందజేయనున్నట్లు జీసీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

14లోపు జెండా స్తంభాలు తొలగించాలి : జీసీసీ

పెరంబూర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు ఈ నెల 14వ తేదిలోగా నగరంలో రాజకీయ పార్టీలు ఏర్పాటుచేసిన జెండా స్తంభాలను తొలగించాలని గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసీసీ) ఉత్తర్వులు జారీచేసింది. నిర్ణీత కాలంలోపు తొలగించని జెండా స్తంభాలను కార్పొరేషన్ ఉద్యోగులు తొలగిస్తారని, దానికయ్యే ఖర్చును ఆయా రాజకీయ పార్టీల నుంచి వసూలుచేస్తామని జీసీసీ హెచ్చరించింది.

జీకేఎం కాలనీ-పట్టుమేడు దహనవాటిక మూసివేత

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక తిరువిక నగర్ పరిధిలోని జీకేఎం కాలనీ-పట్టుమేడు దహన వాటికలో మరమ్మతుల కారణంగా గురువారం నుంచి అక్టోబరు 10వ తేది వరకు మూసివేయనున్నారు. ఆ సమయంలో సమీపంలోని విల్లివాక్కం, తాంగల్ దహనవాటికలను వినియోగించుకోవాలని గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసీసీ) ఒక ప్రకటనలో తెలిపింది.

పారిశుధ్య కార్మికులకు మూడు పూటలా భోజనం

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు మూడు పూటలా ఉచిత భోజనం అందించాలని జీసీసీ నిర్ణయించింది. ఆ ప్రకారం, ప్రతిరోజు 10వేల మంది కార్మికులకు ఉచిత భోజనం అందించనున్నారు. ఇందుకోసం మూడేళ్లకు రూ.1.81 కోట్లు కేటాయించిన జీసీసీ, ఆహారం సరఫరా చేసే కేటరింగ్ కంపెనీల ఎంపికకు టెండర్లు ఆహ్వానించింది.

నేటినుంచి నవరాత్రి అమ్మకాల ప్రదర్శన

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు మహిళాభివృద్ధి సంస్థ తరఫున మహిళా స్వయం సహాయక సంఘాలు చేసే ఉత్పత్తులతో నవరాత్రి అమ్మకాల ప్రదర్శన నుంగంబాక్కంలోని మదర్ థెరిస్సా సముదాయంలో శుక్రవారం నుంచి అక్టోబరు 5వ తేది వరకు జరుగనుంది. ప్రదర్శనలో నవరాత్రి కొలువు బొమ్మలు, పట్టు, కాటన్ దుస్తులు, కృత్రిమ ఆభరణాలు, హస్తకళలు, జనపనార, కాగితం, తాటాకులు, అరటి నారతో చేసిన ఉత్పత్తులు, చెక్క శిల్పాలు, మూలికా ఉత్పత్తులు, గృహోపకరణాలు ఉంటాయి. అలాగే, రుచికరమైన సాంప్రదాయ ఆహారంతో కూడిన ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటుకానున్నాయి. ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రదర్శనను ఉచితంగా సందర్శించవచ్చు. వారాంతపు రోజుల్లో ప్రత్యేక సంప్రదాయ కళారూపాలు ప్రదర్శనలు ఉంటాయని అధికారులు తెలిపారు.

నేడు మూడు మండలాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

పెరంబూర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రధాన పైపు లైన్ అనుసంధానం కారణంగా శుక్రవారం మూడు మండలాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మెట్రోవాటర్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రకారం, తండయారుపేట (4వ మండలం), రాయపురం (5వ మండలం), తిరువికనగర్ (6వ మండలం)లోని కొన్ని ప్రాంతాల్లో కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా శుక్రవారం ఉదయం 8 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున 4 గంటల వరకు నిలిపివేయనున్నారు. అత్యవసరాలకు https://cmwssb.tn.gov.in అనే వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. నీటి సరఫరా నిలిపివేసిన ప్రాంతాలకు ట్యాంకర్ లారీల ద్వారా నీరు సరఫరా చేయనున్నట్లు మెట్రోవాటర్ బోర్డు తెలిపింది.

నేటినుంచి వారాంతపు ప్రత్యేక బస్సులు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సెలవుల సందర్భంగా శుక్రవారం నుంచి ఆదివారం వరకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు రాష్ట్ర ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ (ఎస్ఈటీసీ) ఒక ప్రకటనలో తెలిపింది. ఆప్రకారం కిలాంబాక్కం బస్ టెర్మినల్ నుంచి తిరువణ్ణామలై, తిరుచ్చి, కుంభకోణం, మదురై, తిరునల్వేలి, నాగర్‌కోయిల్, కన్నియాకుమారి,తూత్తుకుడి, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ తదితర ప్రాంతాలకు శుక్రవారం 355 బస్సులు, శనివారం 350 బస్సులు నడుపనున్నారు. కోయంబేడు టెర్మినల్ నుంచి తిరువణ్ణామలై, నాగపట్టణం, వేలాంకన్ని, హోసూరు, బెంగళూరు తదితర ప్రాంతాలకు శుక్ర, శనివారాల్లో తలా 55 బస్సులు, మాధవరం టెర్మినల్ నుంచి శుక్ర, శనివారాల్లో తలా 20 ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. వీటితో పాటు బెంగళూరు, తిరుప్పూర్, ఈరోడ్, కోవై నుంచి పలు ప్రాంతాలకు 200 ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. సెలవులు తరువాత తిరిగొచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు ఎస్ఈటీసీ తెలిపింది.

వేలాంకన్నిలో వెల్లివిరిసిన మతసామరస్యం

● ఆలయ కుంభాభిషేకానికి ముస్లింల సారె





ముస్లింలను ఆహ్వానిస్తున్న ఆలయ నిర్వాహకులు - సారె తీసుకుని ఊరేగింపుగా వస్తున్న ముస్లిం కుటుంబాలు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వేలాంకన్నిలో మతసామస్యం చాటేలా హిందూ ఆలయ కుంభాభిషేకం వేడుకలకు ముస్లిం సోదరులు సారె సమర్పించారు. యాగపూజల కోసం పట్టుచీరలు, కొబ్బరి కాయలు, పూలు, పండ్లు సహా 16 రకాల వస్తువులు సమర్పించారు. నాగపట్టణం జిల్లా వేలాంకన్నిలో పురాతన రాజతగిరీశ్వరర్ ఆలయ అష్టబంధన మహా కుంభాభిషేకం గురువారం నిర్వహించారు. 20 ఏళ్ల అనంతరం నిర్వహిస్తున్న కుంభాభిషేకానికి హిందూ-ముస్లిం మతసామరస్యం చాటేలా, వేలాంకన్ని మొహమ్మదియార్ వీధికి చెందిన ముస్లింలు పలు రకాల వస్తువులను మసీదు నుంచి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ నిర్వాహకులు వారికి పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు. యాగశాల పూజకు ముస్లింలు సమర్పించిన నవధాన్యం సహా 16 రకాల వస్తువులను ఆలయ నిర్వాహకులు స్వీకరించారు.

మా కూటమి పటిష్ఠంగానే ఉంది

● బీజేపీ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్



ప్యారీస్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అన్నాడీఎంకే-బీజేపీ కూటమి ఎలాంటి విభేదాలు లేకుండా పటిష్ఠంగా ఉందని, అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పయనిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ మరోమారు స్పష్టంచేశారు. పరమకుడిలో స్వాతంత్ర సమర యోధుడు ఇమ్మానుయేల్ శేఖరన్ స్మారక మందిరానికి వెళ్లేందుకు గురువారం ఉదయం మదురై చేరుకున్న నయినార్ నాగేంద్రన్ అక్కడ మీడియాతో మాట్లాడారు. దేశ స్వాతంత్ర కోసం ఆంగ్లేయులతో పోరాడి ప్రాణత్యాగం చేసిన సమరయోధులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరింత ఘనత చేకూర్చుతోందని, వారి స్మారక మందిరాల అభివృద్ధికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేస్తోందన్నారు. అన్నాడీఎంకేను చీల్చాల్సిన ఆవశ్యకత బీజేపీకి రాలేదని, తాము ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామిని సీఎం అభ్యర్థిగా అంగీకరించామన్నారు. ప్రధాని, కేంద్రమంత్రులను మర్యాదపూర్వకంగా ఎవ్వరైనా సంప్రదించవచ్చని, ఇటీవల మాజీమంత్రి సెంగోటయ్యన్ అమిత్‌షాను కలవడంలో ఎలాంటి రాజకీయం లేదన్నారు. ప్రధాని మోదీ, కేంద్రహోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తనపట్ల సదాభిప్రాయంతో ఉన్నారని, అందువల్ల రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం తనకు రాలేదని నయినార్ నాగేంద్రన్ స్పష్టం చేశారు.

ప్రేమ విఫలమైందని డ్రైవర్ ఆత్మహత్య

అడయార్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తూత్తుక్కుడి జిల్లా కోవిల్‌పట్టి సమీపంలో శక్తిపాండియన్ (20) అనే డ్రైవర్ ప్రేమ విఫలమైందని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. అయితే, శక్తి పాండియన్ ఆత్మహత్యకు ముందు తన స్నేహితుడు సంతోష్‌కు ఒక ఆడియో పంపించాడు. 'మరో జన్మ ఉంటే మళ్ళీ కలుసుకుందాం. ఈ ఆడియో వినే సమయానికి శవమై కనిపిస్తాను' అని పంపించాడు. ఆ తర్వాత స్థానికంగా ఓ కాలేజీ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

'ఉంగళుడన్ స్టాలిన్' కోసం పాఠశాలకు సెలవివ్వడం పొరపాటు...!

● మంత్రి అన్బిల్ మహేష్

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పాఠశాలకు సెలవు ప్రకటించి, అక్కడ 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం ఏర్పాటుచేయడం పొరపాటని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరుగనివ్వమని పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ తెలిపారు. తిరుచ్చిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి, రాష్ట్ర ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎవరైనా సరే, రాజకీయాల్లో సభ్యతతో ఉండాలన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి ఇంకా ప్రారంభించలేదని తెలిపారు. ఆయన ఏం మాట్లాడినా, ప్రతిపక్షాలు దాన్ని చర్చనీయాంశంగా మారుస్తూ స్పందిస్తున్నాయని, ఈ విధంగా, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి ప్రతిపక్ష పార్టీల్లో భయాన్ని సృష్టించారన్నారు. ఉప్పిలియపురం ప్రభుత్వ పాఠశాలకు సెలవు ప్రకటించి, ఉంగళుడన్ స్టాలిన్ శిబిరం నిర్వహించారని తెలిసిందని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

నేడు నగరంలో 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరాలు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) నగరం, శివారు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించనున్న 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరాలు జరిగే ప్రాంతాలను గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసీసీ) తెలిపింది. 3వ మండలం పరిధిలో మాధవరం మిల్క్ కాలని కామరాజర్ రోడ్డులోని తిరుజ్ఞాన సంబంధం కల్యాణ మండపం (ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపం) 4వ మండలం పరిధిలోని తండయార్‌పేట కుంభాళమ్మన్ ఆలయ వీధిలోని కమ్యూనిటీ హాలు, 5వ మండలం పరిధిలో పుదుపేట చంద్రభాను వీధిలోని నందాముని మహల్, 7వ మండలం పరిధిలో ఒరగడం ఎం.మాలింగ మహల్, 8వ మండలం పరిధిలో విల్లివాక్కం ఎంటీహెచ్ రోడ్డులోని టీకేపీ కల్యాణ మండపం, 9వ మండలం పరిధిలో కోడంబాక్కం పులియూర్ రెండవ మెయిన్ రోడ్డు సమీపంలోని ట్రస్ట్ పురం క్రీడా మైదానం ప్రాంతాల్లో శిబిరాలు జరుగనున్నాయి. 10వ మండలం పరిధిలో వడపళని అమ్మన్ ఆలయ వీధి (సిమ్స్ ఆసుపత్రి సమీపం) కార్పొరేషన్ క్రీడా మైదానం, 11వ మండలం పరిధిలో కరగంబాక్కం జైన్ ఆలయ వీధి సమీపంలోని జైన్ పార్టీ హాల్, 12వ మండలం పరిధిలో 157వ వార్డు (ఈవీకేఎస్ ఇళంగోవన్ ఇంటి సమీపం) ఆర్కాట్ రోడ్డులోని శాంత్రో ఆడిటోరియం, 13వ మండలం పరిధిలో ఆర్ఏ పురం కామరాజ్ రోడ్డు సమీపంలోని జేజే కమ్యూనిటీ హాలు తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే శిబిరాలను ఆయా మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీసీసీ సూచించింది.

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు

● మంత్రి దురైమురుగన్



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి దురైమురుగన్

వేలూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు మంత్రి దురైమురుగన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో గురువారం 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ సుజాత అధ్యక్షత వహించగా, మంత్రి దురైమురుగన్, కలెక్టర్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... సీపీ రాధాకృష్ణన్ తనకు మంచి స్నేహితుడన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్ రాష్ట్రాభివృద్ధిక సహకరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఉప మేయర్ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జరిమానా చెల్లించిన తర్వాతే వాహనాల బీమా పునరుద్ధరణ

● చెన్నై పోలీసుల చర్యలు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వాహనాల జరిమానా బకాయిలు చెల్లించిన తర్వాతే బీమా పునరుద్ధరించనున్నారు. ఈ మేరకు నగర పోలీసు శాఖ కొత్త విధానం అమలుచేయనుంది. నగరంలో వాహనాల సంఖ్య పెరుగుతున్నందున, రోడ్డు నిబంధనల ఉల్లంఘనలు కూడా అధికమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారికి పోలీసులు జరిమానా విధిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అధునాతన నిఘా కెమెరాలు ఏర్పాటుచేశారు. అతివేగం, సిగ్నల్ ఉల్లంఘన, హెల్మెట్ ధరించకపోవడం వంటి ఉల్లంఘనలకు జరిమానా విధిస్తున్నారు. చాలా మంది వాహనదారులు జరిమానా సంవత్సరాలుగా చెల్లించడం లేదు. జరిమానా వసూలుకు ప్రతి అసిస్టెంట్ ట్రాఫిక్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 'కాల్ సెంటర్' ద్వారా సలహాలిస్తున్నారు. అయితే ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు విధించిన సుమారు రూ.300 కోట్ల మేర జరిమానా వసూలుకాలేదు. దీంతో, జరిమానా వసూలుకు నగర పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. బీమా కంపెనీలతో కలసి బకాయి మొత్తం వసూలుకు నిర్ణయించింది. ప్రస్తుతం బీమా కంపెనీ ఆన్‌లైన్ పేజీలో వాహన నెంబరు నమోదుచేసి బీమా పునరుద్ధరిస్తున్నారు. ప్రస్తుతం, సంబంధిత వాహనం కోసం జరిమానా మొత్తాన్ని చెల్లించకపోతే, దానిని వెంటనే చెల్లించాలని వాహనదారులకు సలహా ఇస్తారు. జరిమానా మొత్తం చెల్లించిన తర్వాతే బీమా పునరుద్ధరించనున్నారు. ఒకవేళ వాహనదారుడు బీమా ఆన్‌లైన్‌లో పునరుద్ధరించుకొనేందుకు ప్రయత్నించినా, జరిమానా మొత్తం చెల్లిస్తేనే బీమా పునరుద్ధరించుకోవచ్చని అధికారులు తెలిపారు.

విజేతలకు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

వేలూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక గాంధీ నగర్‌లోని బీఎండీ జైన్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ పాఠశాలలో చదువుతున్న రామ్‌చరణ్ దర్శన్ గోవాలో జరిగిన జాతీయ స్థాయి స్వార్డ్ ఫైట్ (కత్తి యుద్ధం), కర్రసాము పోటీల్లో బంగారు పతకం, సర్విన్ సూర్య కత్తి యుద్ధంలో రెండు విభాగాల్లో రెండు బంగారు పతకాలు, జింక కొమ్ము పోటీలో బంగారు పతకం సాధించారు. విజేతలను పాఠశాల ప్రిన్సిపాల్ జయసూర్య, కరస్పాండెంట్ రమేష్ కుమార్ జైన్ అభినందించారు.

ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందాం



సమావేశంలో ప్రసంగిస్తున్న కాత్యాయని

వేలూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్నాడీఎంకే-బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందామని బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాత్యాయని పిలుపునిచ్చారు. వాలాజాపేటలో గురువారం బీజేపీ నిర్వాహకుల సమావేశం జరిగింది. నెమిలి అధ్యక్షుడు ఆనంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ శివమణి, గుణనిధి, గీతా రాణి, శరత్ కుమార్, తనికాచలం, ప్రకాష్, విజయన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరును ఖండిస్తూ న్యాయవాదుల నిరసన



నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

తిరుత్తణి, సెప్టెంబరు11(ఆంధ్రజ్యోతి): లాయర్‌పై కేసు వ్యవహారంలో పోలీసుల తీరును ఖండిస్తూ జిల్లా న్యాయవాదుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. వివరాలిలా... తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపంలోని కదంబూరు గ్రామంలో అన్బళగన్ అనే న్యాయవాది, 6 నెలల గర్భవతి అయిన తన భార్యతో కలిసి నివసిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం తన పక్కింట్లో ఉంటున్న సుమిత్ర అనే మహిళకు, లాయర్ భార్యకు మధ్య ఓ విషయంపై వాగ్వివాదం నెలకొంది. దీంతో తిరుత్తణి 1వ డివిజన్ పోలీస్‌స్టేషన్‌లో గర్భవతి అయిన తన భార్యపై గ్రామంలో ఉన్న కొందరు వ్యక్తులు దాడి చేశారని అన్బళగన్ ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదును పట్టించుకోని పోలీసులు, సుమిత్ర కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. దీనితో తనకు న్యాయం చేయాలంటూ అన్బళగన్ తిరుత్తణి బార్ కౌన్సిల్‌కుకు విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న అడ్వకేట్స్ సంఘ నేతలు బుధవారం ఉదయం తిరుత్తణి సెషన్స్ కోర్టు ముందు లాయర్ అన్బళగన్‌పై కేసు నమోదు చేసిన పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు కోర్టు ప్రాంగణానికి చేరుకుని వారితో చర్చించి అనంతరం ఈ సమస్యపై సత్వర పరిష్కారం చూపుతామన్న హామీతో నిరసన విరమించుకున్నారు.

వీజీఎన్ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం



మొక్కలు నాటుతున్న నిర్వాహకులు, అతిథులు

ప్యారీస్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వీజీఎన్ హెరిటేజ్ స్ప్రింగ్స్ ఆధ్వర్యంలో 'లైట్స్ క్రియేట్ ఎ షేడ్' నినాదంతో మెగా మొక్కలు నాటే పథకం ప్రారంభించారు. ఈ పథకం కింద నగర శివారు ప్రాంతమైన ఒట్టియంబాక్కంలో 800 మొక్కలు నాటేపనులను చెంగల్పట్టు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.శ్రీదేవి ప్రారంభించారు. ఒట్టియంబాక్కం పంచాయతీ సర్పంచ్ శరణ్య, వీజీఎన్ సంస్థ డైరెక్టర్ పద్మ, సీఈవో అనూష అష్యంత తదితరులు ప్రముఖ స్వచ్ఛందసేవా సంస్థ ఎంఎస్ఎస్ ట్రస్ట్ నిర్వాహకులు, పర్యావరణ ప్రేమికులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పద్మా దేవదాస్ మీడియాతో మాట్లాడుతూ, తమ సంస్థ 4.85 ఎకరాల్లో 101 ప్రీమియం హౌసింగ్ ప్లాట్లను ఆధునిక వసతులతో ఒట్టియంబాక్కంలో నిర్మిస్తోందని, ఈ ప్రాంతాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దాలనే ఆలోచనతో మొక్కలు నాటి పోషించేందుకు ముందుకొచ్చినట్లు ఆమె తెలిపారు.

తిరుత్తణిలో కుండపోత వర్షం



తిరుత్తణి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలో బుధవారం కురిసిన భారీవర్షం కారణంగా జనజీవనం స్తంభించింది. ఈదురుగాలులతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా వుండగా ప్రధాన రహదారులలో మోకాలిలోతున వర్షపు నీరు వరదలా ప్రవహించింది. దీనితో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో తిరుత్తణి సమీపంలోని ఆర్కేపేట, పొదటూర్‌పేట, పళ్లిపట్టు, ఆర్కట్‌కుప్పం, ఆకూర్, మాథుర్, కనకమ్మసత్రం తదితర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురవడంతో చెట్లు కూలి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తిరుత్తణిలో నిర్మించిన మురుగునీటి ఆనకట్టలో వ్యర్థాలు పేరుకుపోయి నీరు ప్రవహించకపోవడంతో ఈ సమస్య మరింత పెరిగింది. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.


పొడవైన దంతాలు కలిగిన ఏనుగు మృతి



పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఏనుగు సంతోష్, పక్కనే ఆ ఏనుగు కళేబరం

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నీలగిరి జిల్లా తెప్పకాడు సంరక్షణ కేంద్రంలో సంరక్షిస్తున్న రాష్ట్రంలోనే అతిపెద్ద దంతాలు కలిగిన సంతోష్ అనే ఏనుగు వృద్ధాప్య సమస్యల కారణంగా మృతి చెందింది. దీంతో ఆ సంరక్షణ కేంద్రంలోని అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, మావటీలు విచారం వ్యక్తంచేశారు. ఐదేళ్ల ప్రాయంలో మదుమలై అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఆ ఏనుగుకు సంతోష్ అని నామకరణం చేసి సంరక్షణ కేంద్రంలో అటవీ శాఖ అధికారులు, మావటీలు 50 యేళ్లుగా కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఇటీవల ఆగస్టు 15న సంతోష్ 55వ జన్మదినం సందర్భంగా ఆ ఏనుగుకు రుచికరమైన ఆహార పదార్థాలను అధికారులు తినిపించారు. సుమారు 1.5 మీటర్ల పొడవైన దంతాలతో ఆ ఏనుగు తెప్పకాడు సంరక్షణ కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా సంచరిస్తుండేది. ఆ దంతాలు పరిమితికి మించి నేలను తాకేంత పొడవుగా పెరిగినప్పుడల్లా వెటర్నరీ డాక్టర్లు దంతాలను కోసి పొడవు తగ్గించేవారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆ ఏనుగు ఆకస్మికంగా మృతి చెందింది. దీనితో సంరక్షణ కేంద్రంలోని అటవీ శాఖ అధికారులు భక్తి శ్రద్ధలతో ఆ ఏనుగును పుష్పమాలలతో అలంకరించి ఖననం చేశారు.

గూగుల్ మ్యాప్ రూట్... మద్యం మత్తు..



సముద్రంలోకి దిగిన కారు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో గూగుల్ మ్యాప్ సాయంతో కారు నడిపిన డ్రైవర్, పొరపాటున సముద్రతీరంలోకి వెళ్లిన ఘటన చిదంబరంలో చోటుచేసుకుంది. చెన్నైకి చెందిన ఐదుగురు, కడలూరు మీదుగా కారులో వెళ్తున్నారు. కడలూరు హార్బర్ నుంచి పరంగిపేట వరకు బీచ్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున గూగుల్ మ్యాప్ సాయంతో వీరు కారును నడిపారు. కడలూరు-చిదంబరం ప్రాంతంలో కారు హఠాత్తుగా సముద్రపు ఇసుకలో చిక్కుకుంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్, ఇసుకలో కారు చిక్కుకుందని గమనించి, ఎక్స్‌లేటర్ రైజ్ చేసి వేగంగా వెళ్లడంతో అది సముద్రంలో కొద్దిదూరం వెళ్లి నిలిచిపోయింది. గమనించిన జాలర్లు కారు నుంచి వారిని సురక్షితంగా రక్షించారు. సమాచారం అందుకుని అక్కడకు చేరుకున్న పోలీసులు, ట్రాక్టర్ సాయంతో కారును వెలికితీశారు.

రూ.50 లక్షల గుట్కా స్వాధీనం

వేలూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పేర్నాంబట్టులో రూ.50 లక్షల విలువైన గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు పేర్నాంబట్టు సీఐ ప్రభు నేతృత్వంలో పోలీసులు తర్రైకాడు ప్రాంతంలోని భవనంలో తనిఖీలు చేపట్టి 1,221 కిలోల గుట్కా స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో పేర్నాంబట్టుకు చెందిన రషీద్ అహ్మద్, ఏరిగుత్తి ప్రాంతానికి చెందిన శాజు షరీఫ్, తర్రైకాడు ప్రాంతానికి చెందిన ఫైరోజ్ అహ్మద్‌లను అరెస్ట్ చేశారు. కాగా, జిల్లాలో జనవరి 1వ తేది నుంచి ఈ నెల 7వ తేది వరకు గుట్కా అక్రమంగా దాచి, విక్రయించిన 119 మందిని అరెస్ట్ చేసి, 20 స్కూటర్లు, ఆరు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ మయిల్ వాహనమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

గంజాయి విక్రయించిన నలుగురి అరెస్టు

అడయార్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక అరుంబాక్కంలో గంజాయి విక్రయించిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అరుంబాక్కం ఏసీపీ రమేష్ ఆదేశాల మేరకు అరుంబాక్కం వందడుగుల రోడ్డులో బుధవారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆటోలో తరలిస్తున్న బస్తాలను తనిఖీ చేసి అందులో గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆటోలో వచ్చిన ఆర్ముగం (40) అనే వ్యక్తిని అదుపులలోకి తీసుకుని విచారించగా, పలు ప్రాంతాల్లో ఈ గంజాయిని సరఫరా చేస్తున్నట్టు తేలింది. అతనిచ్చిన సమాచారం మేరకు అరుంబాక్కంకు చెందిన అరుణాచలం (31), వ్యాసార్‌పాడికి చెందిన మణి (51), హసన్ (20) అనే వారిని అరెస్టు చేశారు. వీరిని నుంచి 400 కేజీల గంజాయి సహా నాలుగు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మార్గాల్లో మరమ్మతుల కారణంగా దిగువ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. **పాలవాక్కం:** కామరాజర్ రోడ్డు, మెయిన్ రోడ్డు, కరీమ్ నగర్, మహాత్మా గాంధీ నగర్, సంగం కాలని 1,2 వీధులు, కందస్వామి నగర్ 1 నుంచి 7 వీధులు. **పూందమల్లి:** వరదరాజపురం, పనిమలర్ మెడికల్ కాలేజ్, బెంగళూరు ట్రంక్ రోడ్డు మరియు ఇంజనీరింగ్ కాలేజ్, నజరత్‌పేట, మేప్పూర్, మలయంబాక్కం, అగరమేల్.

తిరుమంగళం: మెట్రోజోన్ ఫ్లాట్, వీఆర్ మాల్, సత్యసాయి నగర్, పాడికుప్పం మెయిన్ రోడ్డు, వీజీఎన్ అపార్ట్‌మెంట్, పళయపెన్, గోల్డన్ జూబ్లీ అపార్ట్‌మెంట్, బాలాజి నగర్, కామరాజ్ నగర్, పెరియార్ నగర్, అంబేడ్కర్ నగర్, మెహతారాయల్ పార్క్, రైల్ నగర్, 100 అడుగుల రోడ్డు, శ్రీనివాసన్ నగర్, శివాలయం వీధి, మాడవీధులు, న్యూ కాలని, దిమెట్టుకుళం. **ఎగ్మూర్:** ఈవీకే సంపత్ రోడ్డు, జర్మయ వీధి, రిత్రెడన్ రోడ్డు, చర్చి ప్రాంతం, బాలర్ విద్యాలయం, సీఎండీఏ మెరీనా టవర్, వెన్నెల్స్ రోడ్డు, పీసీఓ రోడ్డు, వీపీ హాల్, పిక్‌నిక్ హోటల్, వాల్‌టాక్స్, పార్క్ నగర్ వరదరాజన్ వీధి, సంతోష్ నగర్, పూందమల్లి హైరోడ్డు, గంగు రెడ్డి రోడ్డు, ఆరాముదన్ గార్డన్, ప్రతాప్ రోడ్డు, హిట్కిన్సన్ రోడ్డు, సింగర్ వీధి, సుబ్బయ్య వీధి, బారక్స్ రోడ్డు, సైడనామ్స్ రోడ్డు, కర్పూర ముదలి వీధి, తిరువేంగడం వీధి, మట్టుకార వీరభద్రన్ వీధి, కాట్టూర్ సదయప్పన్ వీధి, ముత్తు గ్రామణి వీధి, జర్మియ రోడ్డు.

ఎస్కేకి రజనీ ప్రశంసలు

● 'యాక్షన్ హీరోగా మారావంటూ' కితాబు



శివకార్తికేయన్ - రజనీకాంత్

హీరో శివకార్తికేయన్‌పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసల వర్షం కురిపించారు. 'నీవు యాక్షన్ హీరో అయిపోయాంటూ' కితాబిచ్చారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ - రుక్మిణీ వసంత్ జంటగా నటించిన చిత్రం 'మదరాసి' ఈ నెల 5వ విడుదలై ఘన విజయం సాధించింది. ఈ చిత్రాన్ని రజనీకాంత్ ప్రత్యేకంగా వీక్షించి చిత్ర బృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని శివకార్తికేయన్ ఒక పోస్ట్‌లో వెల్లడించారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తలైవర్ సినిమా చూసి 'మై గాడ్, ఎక్స్‌లెంట్. ఏం నటన. ఏం యాక్షన్. సూపర్ సూపర్ ఎస్కే. నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోయావు. గాడ్ బ్లెస్. గాడ్ బ్లెస్' అంటూ తన ట్రేడ్ మార్క్ నవ్వుతో రజనీకాంత్ దీవించారని' శివకార్తికేయన్ రాసుకొచ్చారు. తన దైవం నుంచి అభినందనుల అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కోలీవుడ్‌లో కూడా పలువురు సినీ ప్రముఖులు ఈ సినిమాను చూసి ప్రశంసించిన విషయం తెల్సిందే. దర్శకుడు ఎన్.లింగుస్వామి అయితే ఏకంగా రివ్యూనే రాసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు ఈ చిత్రం కలెక్షన్ల పరంగా రూ.100 కోట్ల దిశగా పరుగులు తీస్తోంది.

ఈ సినీ ప్రయాణం అంతం కాదు ఆరంభమే...

● విశాల్ సినీ కెరీర్‌కు 21 యేళ్ళు పూర్తి



ఈ ప్రయాణం ఇంకా ముగియలేదని, ఇది ప్రారంభం మాత్రమేనని తన మూవీ జర్నీపై హీరో విశాల్ (విశాల్ కృష్ణ) కామెంట్స్ చేశారు. విశాల్ చిత్రసీమలో అడుగుపెట్టి 21 యేళ్ళు పూర్తయిన సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. దీన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'నేను నటుడుగా సినిమా రంగంలోకి అడుగుపెట్టి 21 యేళ్ళు పూర్తి చేసుకున్నాను. ఈ సందర్భంగా నా తల్లిదండ్రులకు, నా గురువు అర్జున్, లయోలా కాలేజీ లెక్చరర్ ఫాదర్ రాజనాయకంకు, నన్ను మరింత ఉన్నతస్థాయికి చేర్చి నా ఉన్నతిని చూస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఎన్నో కలలతో సినిమా రంగంలోకి అడుగుపెట్టిన నేను.. మీ ప్రేమ, నమ్మకం, ప్రశంసలతో నటుడిగా రాణిస్తున్నాను. ఈ విజయాన్ని నా వ్యక్తిగత విజయం చూడకుండా మనందరి గెలుపుగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు, నటుడిగా నన్ను తీర్చి దిద్దిన దర్శకులకు, సాంకేతిక నిపుణులు, సహాయ నటులు, ప్రతి సినిమాలో నాతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్క సినీ నిర్మాణ కార్మికుడుకి, థియేటర్ యజమానులకు, నా సక్సెస్‌లో కీలక పాత్ర పోషించిన మీడియా మిత్రులకు, సోషల్ మీడియా ప్రతినిధులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వీటన్నింటికంటే గొప్ప శక్తి నా అభిమానులే. తమిళనాడులోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా అభిమానులే నా జీవితం. ఈ రెండు దశాబ్దాలలో ఎన్నో పరీక్షలు, సవాళ్ళు ఎదుర్కొన్నప్పటికీ నాకు అండగా నిలిచి నన్ను ముందుకు నడిపించారు. మీ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది.. ప్రేమతో విశాల్ అని పేర్కొన్నారు.

యోగిబాబు హీరోగా రవి మోహన్ దర్శకత్వంలో చిత్రం

ప్రముఖ హీరో రవి మోహన్ దర్శక నిర్మాతగా కొత్త జర్నీ ప్రారంభించారు. రవి మోహన్ స్టూడియో పతాకంపై యోగిబాబు హీరోగా ఆయన ఒక చిత్రాన్ని నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి 'ఆన్ ఆర్డినరీ మేన్' అనే టైటిల్ ఖరారు చేశారు. దీనికి సంబంధించిన ప్రోమో తాజాగా రిలీజ్ చేశారు. టైటిల్ లుక్‌కు ఇప్పటికే మంచి స్పందన లభించింది. ఇందులో నటించే నటీనటులు, ఇతర వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. కాగా, జయం రవిగా గుర్తింపు పొందిన హీరో.. కుటుంబంలో తలెత్తిన సమస్యల కారణంగా తన పేరును రవి మోహన్‌గా మార్చుకుని, సొంతంగా సినీ నిర్మాణ స్టూడియోను ప్రారంభించిన విషయం తెల్సిందే.



యోగిబాబు - రవి మోహన్

చిత్రజ్యోతి

అది దేవుడిచ్చిన వరం

● తేజు అశ్విని



అనేక చిత్రాల్లో నటించిన గొప్ప నటీనటులకు కూడా దక్కని గౌరవ మర్యాదలు తనకు లభించాయని, అది దేవుడు ఇచ్చిన వరం అని యువ హీరోయిన్ తేజు అశ్విని అన్నారు. "ఎన్న సొల్లపోగిరాయ్' అనే చిత్రం ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన ఆమె... ఇపుడు జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన 'బ్లాక్‌మెయిల్' చిత్రంలో నటించారు. ఈ చిత్రం శుక్రవారం విడుదలకానుంది. మోడలింగ్, సినిమాలపై అమితాసక్తి చూపించే తేజు అశ్విని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో... 'ఊహించని విధంగా సినిమాల్లోకి అడుగుపెట్టాను. సినిమాలకు పబ్లిసిటీ చేసే ఒక కంపెనీలో పనిచేస్తూ, షార్ట్ ఫిల్మ్‌లో నటించాను. ఆ తర్వాత మోడలింగ్‌పై దృష్టి సారించి, సినిమాల్లో అడుగుపెట్టాను. ఆర్థిక పరిస్థితులు, నా కల కలిసి నన్ను సినిమాల్లోకి వచ్చేలా చేశాయి. ఇపుడు నా జీవితాన్ని ఉన్నత స్థితికి చేర్చింది.పలువురు సినీ ప్రముఖులకు కూడా లభించని గౌరవ మర్యాదలు నాకు లభించాయి. అది దేవుడు నాకిచ్చిన వరంగా భావిస్తున్నాను. ప్రేమకథా చిత్రాల తరహాలోనే యాక్షన్ సినిమాల్లో నటించాలని ఆశిస్తున్నాను. జీవితంలో ఎదుర య్యే ప్రతి సమస్యకు కాలమే సమాధానం చెబుతుంది' అని పేర్కొన్నారు.



చెన్నై పోయెస్‌గార్డెన్‌లో సినీనటుడు రజనీకాంత్‌ను కలిసి ఈ నెల 13న నెహ్రూస్టేడియంలో జరిగే ఇళయరాజా సత్కారసభ ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న మంత్రి సామినాథన్

సీఎం ఆరోగ్య బీమా పథకంతో

అపోలో ఆస్పత్రుల్లో 50 కాలేయ మార్పిడి చికిత్సలు

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి ఆరోగ్య బీమా పథకం ద్వారా నగరంలోని అపోలో ఆస్పత్రుల్లో ఇప్పటి వరకు 50కిపైగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు అపోలో గ్రూప్ సీఈఓ డాక్టర్ ఇలన్‌కుమరన్ కలియమూర్తి తెలిపారు. నగరంలోని స్టార్ హోటల్‌లో గురువారం ఉదయం కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న వారితో ఆస్పత్రి వైద్యులు భేటీ అయ్యారు. ఆ సందర్భంగా శస్త్రచికిత్సలు చేసుకున్న వ్యక్తులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఎం.సుబ్రమణ్యం, అపోలో ఆసుపత్రుల స్ట్రాటజీ డైరెక్టర్ సింధూరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శస్త్రచికిత్సలు చేసుకున్నవారితో మంత్రి సుబ్రమణ్యం, వైద్యనిపుణులు, అపోలో ఆస్పత్రుల స్ట్రాటజీ డైరెక్టర్ సింధూరి రెడ్డి తదితరులు

కావేరి హాస్పిటల్ ఆధ్వర్యంలో

సంచార శ్వాసకోశ చికిత్సా కేంద్రం



సంచార శ్వాసకోశ చికిత్సా కేంద్రాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న సినీనటుడు తంబిరామయ్య, డాక్టర్ అరవిందన్ సెల్వరాజ్

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక వడపళని కావేరి హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం 'కావేరి బ్రీత్ చెక్ - మొబైల్ లంగ్ క్లినిక్' పేరుతో సంచార శ్వాసకోశ చికిత్సా కేంద్రం ఏర్పాటైంది. రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ మద్రాస్ నార్త్, బే ఫోర్జ్ సంస్థల సహకారంతో సిద్ధమైన ఈ సంచార చికిత్సా కేంద్రాన్ని ప్రముఖ సినీ నటుడు తంబిరామయ్య, కావేరి గ్రూప్‌ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అరవిందన్ సెల్వరాజ్ ప్రారంభించారు. ఈ సంచార చికిత్సా కేంద్రం వాహనం వచ్చే రెండు మూడు వారాల్లో పోరూరు, పూందమల్లి, పెరంబూరు, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూరు. అరక్కోణం, వేలూరు, కారైక్కాల్, పుదుచ్చేరి, వెస్ట్‌మాంబళం, అరుంబాక్కం, కోడంబాక్కం, వడపళని, కోయంబేడు, వలసరవాక్కం, విరుగంబాక్కం ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లో శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్యపరీక్షలు నిర్వహించనుందని డాక్టర్ సెల్వి తెలిపారు. ఈ నెలాఖరులోగా 35 వేల కుటుంబాలకు శ్వాసకోశ పరీక్షలు జరిపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.

టీవీఎస్ నుంచి 'ఎన్‌టార్క్ 150' స్కూటర్ విడుదల



స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న అనిరుథ్ హల్దార్

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): టీవీఎస్ మోటార్ కంపెనీ చెన్నైలో ఎన్‌టార్క్ 150' పేరుతో దేశంలోనే మొట్టమొదటి హైపర్ స్పోర్ట్ స్కూటర్ విడుదల చేసింది. గురువారం చెన్నైలో జరిగిన మీడియా సమావేశంలో సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిరుథ్ హల్దార్ ఈ స్కూటర్‌ను ఆవిష్కరకించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 149.7 సీసీ కలిగిన ఈ స్కూటర్ కు హై పెర్ఫామెన్స్, స్పోర్టియర్ ఏస్తటిక్స్, కటింగ్-ఎడ్జ్ టెక్నాలజీ వినియోగించామన్నారు. దేశంలో ఎక్కడైనా దీని ఖరీదు రూ.1,19,000గా నిర్ణయించామన్నారు. 6.3 సెకన్లలోనే 60 కి.మీ స్పీడు అందుకుంటుందని, ఏబీఎస్ అండ్ ట్రాకక్షన్ కంట్రోల్ సిస్టమ్ అమర్చామని వివరించారు.

17న కరూర్‌లో డీఎంకే ముప్పెరుంవిళా

● ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కేఎన్.నెహ్రూ

ప్యారీస్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న కరూర్ కొడంగిపట్టి ప్రాంతంలో డీఎంకే ముప్పెరుంవిళా నిర్వహించనున్న సందర్భంగా వేదిక ఏర్పాటు పనులను గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ మంత్రి కేఎన్.నెహ్రూ పరిశీలించి బెలూన్లు ఎగురవేశారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని అధికార డీఎంకే ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో అమలుపరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ముప్పెరుంవిలా నిర్వహించనుంది. ఇందుకోసం కరూర్-తిరుచ్చి జాతీయ రహదారిలోని కొడంగిపట్టి ప్రాంతాన్ని ఎంపికచేసి మహానాడు పనులను ముమ్మరం చేసింది. ఈ పనులను డీఎంకే ప్రిన్సిపల్ కార్యదర్శి, మంత్రి కేఎన్.నెహ్రూ, మాజీమంత్రి సెంథిల్ బాలాజీ, ఎమ్మెల్యేలు ఇళంగో (అరవకుచ్చి), శివకామసుందరి (కృష్ణరాయపురం), కరూర్ కార్పొరేషన్ మేయర్ కవిత, డిప్యూటీ మేయర్ శరవణన్, తిరుచ్చి కార్పొరేషన్ మేయర్ అన్బళగన్, కరూర్ ఐజీ జోషి నిర్మల్ కుమార్, ఎస్పీ జోష్ తంగయ్య, ప్రభుత్వ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కేఎన్.నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ, ద్రావిడ పితామహుడు తందిపెరియార్, మాజీ ముఖ్యమంత్రులు అన్నాదురై, కలైంజర్ల పేరుతో డీఎంకే ఆధ్వర్యంలో కరూర్‌లో నిర్వహించదలిచిన ముప్పెరుంవిళా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గొప్ప మలుపు తిప్పుతుందని, స్టాలిన్ రెండో సారి సీఎం పీఠంలో తప్పకుండా కూర్చుంటారని ఆయన నమ్మకం వ్యక్తంచేశారు.



ముప్పెరుంవిలా జరగనున్న ప్రాంగణంలో బెలూన్లు ఎగురవేస్తున్న మంత్రి కేఎన్.నెహ్రూ, మాజీమంత్రి సెంథిల్‌బాలాజీ తదితరులు

ఉపాధ్యాయుల ప్రభావాన్ని విస్తృతం చేయడమే లక్ష్యం

● క్రిసాలిస్ వ్యవస్థాపకురాలు చిత్ర రవి



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): 'అంచనాలు తరచుగా రిపోర్ట్ కార్డులుగా తగ్గించబడతాయి. పిల్లల అభ్యాస ప్రయాణం గొప్పతనాన్ని కోల్పోతాయి. 'క్రిసాలిస్ ఏఐ' సంఖ్యలకు మించి అపోహలు, ఆలోచనా ప్రక్రియలు, భావోద్వేగ పెరుగుదలను వెలికితీస్తుందని క్రిసాలిస్ వ్యవస్థాపకురాలు చిత్రా రవి పేర్కొన్నారు. గురువారం ఏఐ ఆధారిత కో-థింకర్ అయిన క్రాసాలిస్ ఏఐని ఆవిష్కరించింది. 'కరెక్షన్స్ నుంచి కనెక్షన్ల వరకు' అనే థీమ్‌తో జరిగిన ఈ ప్రారంభోత్సవంలో చిత్రారవి ప్రసంగించారు. ఇది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రతి బిడ్డను మొత్తం అభ్యాసకుడిగా చూడటానికి అధికారం ఇస్తుంది, మా లక్ష్యం ఉపాధ్యాయులను భర్తీ చేయడం కాదు, వారి ప్రభావాన్ని విస్తృతం చేయడం" మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతిహాస రీసెర్చ్ ప్రెసిడెంట్ కృష్ణన్ నారాయణన్, జిగర్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకులు భాను పొట్టా, శ్రీ ప్రకాష్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ విజయ్ ప్రకాష్, జోహో స్టార్టప్ గ్లోబల్ హెడ్ కుప్పులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో రజత పతకం సాధించిన రామచంద్ర వర్సిటీ విద్యార్థులు

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): 'ఖేలో ఇండియా'లో భాగంగా నగరంలో ఇటీవల నిర్వహించిన వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో శ్రీ రామచంద్ర మెడికల్ యూనివర్శిటీ జట్టు రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఎస్.తమిళ్ సెల్వి, ఎ.రోజ్ మాస్లికా మెరిల్, ఎస్.రోహిణి ప్రియ, ఆర్.భగవతితో కూడిన ఈ జట్టును ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఆరుముగం గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ వేదికపై మా రోవర్ల అంకితభావం, క్రమశిక్షణ, ప్రదర్శన పట్ల తాము గర్విస్తున్నామన్నారు. ఈ పతకం తమ అథ్లెట్ల సామర్థ్యానికి, శ్రీ రామచంద్ర సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్స్‌లో తాము నిర్మించిన శాస్త్రీయ శిక్షణా పర్యావరణ వ్యవస్థకు నిదర్శనమని పేర్కొన్నారు.

రోవర్లను అభినందిస్తున్న డాక్టర్ ఆరుముగం



తమిళ మహాకవి భారతియార్ వర్ధంతి సందర్భంగా రాజ్‌భవన్‌లో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ ఆర్ఎన్ రవి





ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఇమ్మానువేల్ శేఖరన్ వర్ధంతి సందర్భంగా ఉడుమలపేటలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి



మహాకవి భారతియార్ వర్ధంతి సందర్భంగా మెరీనాబీచ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సామినాథన్, మేయర్ ప్రియ, వీజీపీ ప్రపంచ తమిళ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వీజీ సంతోషం తదితరులు

సీఎం స్టాలిన్ వియ్యంకుడు వేదమూర్తి మృతి

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అల్లుడు శబరీషన్ తండ్రి వేదమూర్తి(81) గురువారం వేకువజాము కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆయన వృద్ధాప్య సమస్యలకు తోడు, అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. వేకువజాము ఆకస్మికంగా గుండెపోటు రావటం వల్ల ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కొట్టివాక్కం ఏజీఎస్ కాలనీలోని నివాసగృహంలో ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. కాగా హోసూరు పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం స్టాలిన్ గురువారం రాత్రి వియ్యంకుడు వేదమూర్తి భౌతికకాయానికి నివాళులర్పించారు ఆయన అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించనున్నట్లు కుటుంబీకులు పేర్కొన్నారు. వేదమూర్తి అంత్యక్రియలకు స్టాలిన్ హాజరుకావాల్సి ఉండడంతో శుక్రవారం ఆయన కార్యక్రమాలను రద్దు చేశారు.



వియ్యంకుడు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్, సతీమణి దుర్గాస్టాలిన్, మంత్రులు



వేదమూర్తి (ఫైల్‌ఫొటో)

అరియలూరు-చెన్నై మధ్య మూడు కొత్త బస్సులు

● ప్రారంభించిన మంత్రి శివశంకర్

ప్యారీస్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అరియలూరు బస్‌స్టేషన్ నుండి స్టేట్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (ఎస్ఈటీసీ) ఆధ్వర్యంలో చెన్నైకు మూడు కొత్త బస్సులను రవాణాశాఖ మంత్రి శివశంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఎక్కడాలేని విధంగా గత మూడేళ్లలో వేతన ఒప్పందం చర్చలు నిర్వహించి ప్రభుత్వ రవాణా సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు లబ్ధిచేకూర్చామని, పదవీవిరమణ పొందిన కార్మికుల కోసం రూ.4,100 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రవాణాశాఖలో ఖాళీ అయిన డ్రైవర్, కండక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ వేగవంతం చేశామని, ప్రయాణికులు సుఖవంత ప్రయాణం కోసం ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. తమ శాఖకు రోజురోజుకు ప్రజాధరణ పెరుగుతోందని, ముఖ్యంగా దీపావళి, పొంగల్, వినాయక చవితి, దసరా, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగల సీజన్లలో రోజూ నడిపే బస్సులతో పాటు అదనపు బస్సులను కూడా నడుపుతున్నట్లు మంత్రి వివరించారు. పుదుమైపెన్, తమిళ్‌పుథల్వన్, అల్పాహారం తదితర కొత్త పథకాలను ప్రవేశపెట్టిన సీఎం స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80శాతం నెరవేర్చారని మంత్రి పేర్కొన్నారు.



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి శివశంకర్ తదితరులు

ఎక్స్‌ప్రెస్ అవెన్యూ మాల్‌లో 'మేబెల్' షోరూం



షోరూం ప్రారంభోత్సవంలో నటి మృణాళిని తదితరులు

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాయపేటలోని ఎక్స్‌ప్రెస్ అవెన్యూ మాల్‌లో 'మేబెల్' షోరూంను ప్రముఖ సినీ నటి మృణాళిని రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంకటేష్, డిజైన్ హెడ్, మేబెల్ తదితరులు పాల్గొన్నారు. తమిళనాట 40వ దైన ఈ మేబెల్ షోరూంలో సొగసైన ఇంటీరియర్, క్యూరేటెడ్ కలెక్షన్లు, వ్యక్తిగతీకరించిన సేవలను మిళితం చేస్తూ వున్నతమైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందింబడింది. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు శ్రీధర్ వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ.. తమ కొత్త స్టోర్‌తో తాము రిటైల్‌కు మించి వెళ్లాలనుకుంటున్నామని, కస్టమర్లకు ఫ్యాషన్‌లోకి ఉన్నతమైన, వ్యక్తిగత ప్రయాణాన్ని అందించడానికి ఈ స్థలం రూపొందించబడిందని పేర్కొన్నారు.

హోసూరులో అసెంట్ సర్క్యూట్స్ రెండో యూనిట్‌కు భూమిపూజ జరుపుతున్న సీఎం స్టాలిన్ తదితరులు



నేటినుంచి కున్నూరు డాల్ఫిన్ నోస్
వ్యూ పాయింట్ మూత

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నీలగిరి జిల్లాలోని కున్నూరు వద్ద 1550 మీటర్ల ఎత్తున్న డాల్ఫిన్‌నోస్ వ్యూ పాయింట్‌ను శుక్రవారం నుండి తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ డాల్ఫిన్ నోస్ వ్యూ పాయింట్‌ను రోజూ వందల సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తుంటారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో రహదారుల మరమ్మతు, మరుగుదొడ్లు, విద్యుద్దీపాలంకరణ తదితర పనులను చేపట్టనుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.



కున్నూరు డాల్ఫిన్‌నోస్ వ్యూపాయింట్

తిరుమలలో కేంద్రమంత్రి
నిర్మల సీతారామన్

తిరుమల, సెప్టెంబరు11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శ్రీవారి దర్శనార్థం గురువారం తిరుమలకు వచ్చారు. తిరుమలలోని గాయత్రి గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న ఆమెకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళికృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.. నిర్మల సీతారామన్ రాత్రికి తిరుమలలోనే బస చేసి శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారు.


శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లోని 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 9 షెడ్లు, సర్వదర్శన భక్తులతో నిండిపోయి క్యూ లైన్ కృష్ణతేజ విశ్రాంతి భవనం వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైం స్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.3.56 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 70,086

తలనీలాలు సమర్పించినవారు: 28,239



ముల్లై పెరియార్ డ్యామ్‌లో ఉప పర్యవేక్షక కమిటీ తనిఖీలు



తేక్కడి నుంచి ముల్లై పెరియార్ డ్యామ్‌లో పడవలో వెళ్తున్న కమిటీ సభ్యులు

చెన్నై, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముల్లై పెరియార్ డ్యామ్ వద్ద జాతీయ ఆనకట్టల భద్రతా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉప పర్యవేక్షక కమిటీకి చెందిన ఐదుగురు సభ్యులు గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. పెరియార్ వైగై బేసిన్ రీజియన్ ఎస్‌ఈ శ్యామ్ ఇర్విన్, కంభం రీజియన్ ముల్లై పెరియార్ డ్యామ్ ఈఈ సెల్వం సహా ఐదుగురు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. వీరంతా గురువారం ఉదయం తేక్కడి బోట్‌హౌస్ నుండి పడవలో ప్రయాణించి ముల్లై పెరియార్ డ్యామ్ ప్రాంతానికి చేరుకున్నారు. ప్రధానమైన డ్యామ్, బేబీ డ్యామ్, వల్లకడవు రోడ్డు వద్ద జరుగుతున్న మరమ్మతు పనులు, డ్యామ్‌లో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో కేరళకు చెందిన ఇడుక్కి చెక్ డ్యామ్ నీటి పారుదల శాఖకు చెందిన అధికారి జిత్ తదితరులు పాల్గొన్నారు.




ముల్లై పెరియార్ డ్యామ్ సమీపం వల్లకడవు రోడ్డు మరమ్మతులను పరిశీలిస్తున్న కమిటీ

'పింక్ డైమండ్' కథ కంచికి

- మైసూర్ మహారాజు సమర్పించిన హారంలో వున్నది రూబీ మాత్రమే
- సాక్ష్యాలతో నిరూపించిన ఆర్కియాలజిస్టు మునిరత్నం రెడ్డి



మైసూరు మహారాజు హారంపై వివాదం నేపథ్యంలో రూబీ అంటూ టీటీడీ విడుదల చేసిన ఫొటో



ఆభరణాలను మాజీ న్యాయమూర్తులు తనిఖీ చేస్తున్న సమయంలో తీసిన మైసూరు మహారాజు సమర్పించిన హారం ఫొటో

తిరుమల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పింక్ డైమండ్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. మైసూరు మహారాజు శ్రీవారికి సమర్పించిన హారంలో డైమండ్ లేదని, రూబీలు, కొన్ని రత్నాలు మాత్రమే అమర్చినట్టు కొన్ని సాక్ష్యాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో రాజకీయ విమర్శలతో పింక్ డైమండ్ వ్యవహారం పెద్దఎత్తున చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ప్రభుత్వాన్ని, టీటీడీని ఇబ్బందుల్లోకి నెట్టేలా అప్పట్లో వైసీపీ చేసిన ప్రచారం అసత్యమని తేల్చిచెప్పేలా కొన్ని ఆధారాలను ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి బయటపెట్టారు.

1945లో హారం బహూకరించిన మైసూరు మహారాజు

శ్రీవారికి విలువైన ఆభరణాలు బహూకరించిన రాజుల్లో మైసూరు మహారాజు జయచామరాజేంద్ర వడియార్ కూడా ఒకరు. 1945 జనవరి 9వ తేదీన ఆయన శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. మహారాజ పర్యటనకు సంబంధించి మైసూరు ప్యాలెస్ నుంచి 1944 డిసెంబరు 29వ తేదీన రామయ్య అనే ప్యాలెస్ అధికారి టీటీడీ కమిషనర్‌కు లేఖ రాశారు. రైలు ద్వారా 1945 జనవరి 9న ఉదయం 8 గంటలకు రేణిగుంటకు చేరుకునే మహారాజు తిరుపతి, శ్రీకాళహస్తి రాకపోకలకు రెండు మంచి కార్లను ఏర్పాటు చేసేందుకు సహకరించాలంటూ ఆ లేఖలో కోరారు. ఈ సందర్భంలోనే టూర్ షెడ్యూల్ కాపీని కూడా పంపారు.ఈ పర్యటనలోనే మైసూరు మహారాజు శ్రీవారికి హారాన్ని సమర్పించారు.ఆ హారాన్ని టీటీడీ కొన్నేళ్లుగా విశేష ఉత్సవాల సమయంలో ఉత్సవమూర్తులకు అలంకరిస్తోంది.2001 అక్టోబరు 21న జరిగిన గరుడసేవలో మలయప్పస్వామికి ఈ హారాన్ని అలంకరించారు. అయితే వాహనసేవను వీక్షిస్తున్న భక్తులు విసిరిన నాణేలు తగలడంతో ఆ ఆభరణంలో కెంపు రాయి విరిగిపోయింది. ఆ విషయాన్ని తిరువాభరణం రిజిస్టర్‌లో కూడా నమోదు చేశారు.

జెనీవాలో వేలం వేశారన్న రమణదీక్షితులు

మైసూరు మహారాజు శ్రీవారికి సమర్పించిన హారంలో ఉన్నది కెంపు రాయి కాదని, కోట్ల విలువైన పింక్ డైమండ్ అని, ఆ డైమండ్‌ను అపహరించి జెనీవాలో జరిగిన వేలంలో విక్రయించారంటూ 2018లో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అలాగే కైంకర్యాలు సరిగా జరగడం లేదని, నిధుల కోసం ఆలయంలో తవ్వకాలు నిర్వహించారని కూడా ఆయన ఆరోపణలు చేయగా టీటీడీ కూడా అదేస్థాయిలో స్పందించింది. రమణదీక్షితులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఈ విషయంపై జగన్నాధరావు కమిటీ ఇచ్చిన నివేదికలో పగిలిన కెంపు ముక్కలు పేష్కార్ ఆధీనంలో ఉన్నాయని తెలియజేసినట్టు వివరణ ఇచ్చింది.ఆ కెంపు విలువ రూ.50గా నిర్ధారించినట్టు రికార్డులున్నాయంటూ రమణదీక్షితుల ఆరోపణలను కొట్టిపడేసింది. అయితే స్వామికి అనేక ఏళ్ల దగ్గరుండి కైంకర్యాలు నిర్వహించిన రమణదీక్షితులు చెప్పడంతో పలువురు భక్తులు సందేహంలో పడ్డారు.

గతంలోనూ మాజీ న్యాయమూర్తుల తనిఖీలు

శ్రీవారి ఆభరణాల భద్రతపై గతంలో కూడా విమర్శలు వచ్చాయి. రాయల వారిచ్చిన ఆభరణాలతో పాటు మరికొన్ని ఆభరణాలు మాయమయ్యాయంటూ ఆరోపణలు రావడంతో 2009 సెప్టెంబరు నెలలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాధరావు నేతృత్వంలో ఓ కమిటీ, 2010లో జస్టిస్ వాద్వా నేతృత్వంలో మరో కమిటీని ఏర్పాటు చేశారు.టీటీడీ విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదికతో పాటు అధికారుల వద్ద నున్న తిరువాభరణాల రిజిస్టర్‌ను వాద్వా కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి ఆభరణాలు సక్రమంగానే ఉన్నాయంటూ సంతృప్తి వ్యక్తం చేసింది. జగన్నాధరావు కమిటీ కూడా 1952 నుంచి ఉన్న రికార్డుల ప్రకారం ఏ ఆభరణం మిస్ కాలేదని నివేదికలో పేర్కొంది. కాగా ఆభరణాల భద్రత, వివరాలను పొందుపరచడంలో ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని సూచించింది. శ్రీకృష్ణదేవరాయలు సమర్పించిన కానుకల వివరాలు టీటీడీకి అప్పజెప్పినప్పటికీ తిరువాభరణాల లిస్ట్‌లో లేవని తేల్చిచెప్పారు.2001బ్రహోత్సవాల్లో పగిలింది కెంపు మాత్రమేనని, భక్తులు నాణేలు విసిరినప్పుడు అది విరిగిందని రమణదీక్షితులే గుర్తించినట్టు ఆ నివేదికలో ఉంది. కెంపు స్థానంలో వెంటనే ఓ పగడం కూడా తిరిగి అమర్చినట్టు కమిటీ వివరించింది.

రూ.200 కోట్లకు పరువునష్టం దావా

భక్తుల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు టీటీడీ ప్రతిష్టను దిగజార్చేలా వ్యాఖ్యలు చేసిన రమణదీక్షితులు, వైసీపీ అప్పటి ఎంపీ విజయసాయిరెడ్డిపై టీటీడీ రూ.200 కోట్ల పరువు నష్టం దావా వేసింది. దీనికి రూ.2 కోట్లు ఫీజు కూడా అప్పటి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం చెల్లించింది. వైసీపీ అధికారం లోకి వచ్చాక ఆ కేసును ఉపసంహరించుకోవడంతో కోర్టుకు చెల్లించిన రూ.2 కోట్ల ఫీజు ఎవరిస్తారని, స్వామి నిధులు దుబారా చేస్తారా అంటూ భారీగా విమర్శలొచ్చాయి. అయితే అంతకుముందు నానాయాగీ చేసి, భక్తుల్లో అనేక సందేహాలు రేకెత్తిం చిన వారంతా సమా ధాన మివ్వ కుండా తేలు కుట్టిన దొంగల్లా మౌనంగా ఉండిపోయారు.

వెలుగులోకి డైమండ్ కాదని సాక్ష్యాధారాలు

మైసూరు మహారాజు సమర్పించిన హారంలో పింక్ డైమండ్ అనేది లేదని పలు సాక్ష్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.మైసూరులోని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్(ఎపిగ్రఫీ) మునిరత్నం రెడ్డి ఈ అంశంపై కొద్దిరోజుల పాటు పరిశోధన చేశారు. మైసూరు మహారాణి ప్రమోద దేవిని కలవడంతో పాటు ప్యాలెస్‌లోని కొన్ని రికార్డులను పరిశీలించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆ హారాన్ని రూ.8,500కు ఢిల్లీలో తయారు చేయించినట్టు తేలింది. ప్యాలెస్‌లోని ఆభరణాల రికార్డుల్లోనూ శ్రీవారికి సమర్పించిన హారంలో ఎలాంటి డైమండ్ ఉన్నట్టు లేదు. దీంతో గతంలో చేసిన విమర్శలు తాజా ఆధారాలతో అవాస్తవాలుగా తేలాయి. ఈ అంశంపై మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ.. 'స్వామివారి విషయాల్లో లేనిపోని అభాండాలు వేయకూడదు. తప్పుడు ప్రచారాలు చేస్తే మూల్యం చెల్లించాల్సిందే. మా పరిశోధనలో రాజు సమర్పించిన హారంలో డైమండ్ లేదని తేలింది. దేవాలయాల విషయాల్లో రాజకీయాలు చేయడం సరికాదు' అని అభిప్రాయపడ్డారు.

ఇన్‌చార్జ్ డీజీపీ నియామకంపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేం

- పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఇన్‌చార్జ్ డీజీపీ నియామక వ్యవహారంపై ఇప్పటికే యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసినందున తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర డీజీపీగా పనిచేసిన శంకర్ జివాల్ గత నెల 31న పదవీ విరమణ చేయడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌చార్జ్ డీజీపీగా వెంకట్రామన్‌ను నియమించిన విషయం తెలిసిందే. అయితే ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాది వరదరాజ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, న్యాయమూర్తి జస్టిస్ అరుళ్‌మురుగన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. తాత్కాలిక డీజీపీ నియామకం చేపట్టరాదని సుప్రీంకోర్టు గతంలోనే తీర్పు వెలువరించిందని, ఆ తీర్పు మేరకు ఇన్‌చార్జ్ డీజీపీ వెంకట్రామన్ నియామకం చట్టవిరుద్ధమని ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వివరించారు. ఈ కేసులో ఇప్పటికే సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసినందున, తామెలా జోక్యం చేసుకుంటామని ధర్మాసనం ప్రశ్నించింది. డీజీపీ పదవి ఖాళీగా ఉన్నందున, ఇన్‌చార్జ్ డీజీపీ నియామకాన్ని వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేయడం సరి కాదంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

కిచ్చాళం గ్రామంలో
'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.చంద్రన్

తిరుత్తణి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపంలోని కిచ్చాళం గ్రామంలో గురువారం తిరుత్తణి ఎమ్మెల్యే ఎస్.చంద్రన్ ఆధ్వర్యంలో 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉంగళుడన్ స్టాలిన్ శిబిరాలకు అపూర్వ ఆదరణ లభిస్తోందని, దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంకే కార్యదర్శి రవీంద్ర, తహసీల్దార్ భారతి, గ్రామ బీడీవోలు, అర్పుదరాజ్, ఆరుళ్, డీఎంకే నేతలు గోపి, శివానందం సహా కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉంగరాల చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

అడయార్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): నగర వ్యాప్తంగా పలు బంగారు దుకాణాల్లోకి వెళ్లి అక్కడి సిబ్బందిని మాటల్లో దించి, కేవలం ఉంగరాలు మాత్రమే చోరీ చేసే ఇద్దరిని నగర పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు.. నుంగంబాక్కంకు చెందిన రేహన్ (23) బంగారం దుకాణం నడుపుతున్నాడు. ఈ నెల 2వ తేదీ దుకాణానికి ఇద్దరు వ్యక్తులు వెళ్ళి ఉంగరాలు కావాలని చెప్పడంతో కొన్ని మోడల్స్ చూపించారు. చివరకు మోడల్స్ నచ్చలేదని చెప్పి అక్కడ నుంచి వెళ్ళిపోయారు. అయితే, 4 గ్రాముల బంగారం చోరీకి గురైనట్టు గుర్తించి రేహన్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన నుంగంబాక్కం పోలీసులు.. సీసీ ఫుటేజీ పరిశీలించి ద్విచక్రవాహనం నంబరు ఆధారంగా సెంబియంకు చెందిన ఇంతియాజ్‌ఖాన్ (47), అతని స్నేహితుడు ట్రిప్లికేణి ప్రాంతానికి చెందిన ముషీర్ అహ్మద్ (43) అనే ఇద్దరిని అరెస్టు చేశారు. వీరిద్దరూ కలిసి పలు ప్రాంతాల్లో 20కి పైగా ఉంగరాలు చోరీ చేసినట్టు వెల్లడించారు. ఈ చోరీ చేసిన ఉంగరాలను దుకాణంలో కుదువపెట్టి ఆ డబ్బుతో ఎంజాయ్ చేసినట్టు తెలిపారు. వీరి నుంచి 18 ఉంగరాలకు సంబంధించిన కుదువ రశీదులను స్వాధీనం చేసుకుని, 18 ఉంగరాలను స్వాధీనం చేసుకున్నారు.



అమ్మవారి ఊరేగింపు ఉత్సవానికి హాజరైన అశేష భక్తజనం - పోలేరమ్మకు సారె సమర్పిస్తున్న దేవదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి తదితరులు

పొలోమంటూ పోలేరమ్మ జాతరకు

- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- విరూపోత్సవంతో ముగిసిన వేడుక

వెంకటగిరి/వెంకటగిరిటౌన్, సెప్టెంబరు 11: వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతర జనసంద్రాన్ని తలపించింది. గురువారం ఉదయం 4 గంటలకే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. బుధవారం రాత్రి చాకలింటి నుంచి ఊరేగింపుగా వచ్చిన అమ్మవారిని.. గురువారం వేకువజామున ఆలయం వద్ద వేపమండలతో వేసిన పందిరిలో కొలువు దీర్చారు. అప్పట్నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. వేయికళ్ల దుత్తల్లో బియ్యపు పిండితో చేసిన ప్రమిదలలో నూనె దీపాలు వెలిగించి భక్తులు నెత్తిన పెట్టుకు వచ్చి నాలుగు కూడల్లో బద్దలు కొట్టారు. మడిచీరలపై ఆసాదుల తప్పెట్ల నడుమ మరికొందరు. నవధాన్య మొలకలను అమ్మవారికి సమర్పించారు. రాజాల ప్యాలస్ నుంచి ఆభరణాలైన బంగారు శూలం, సరుడును రాజా అనుచరుల ఆధ్వర్యంలో అమ్మవారికి అలంకరించి తీసుకెళ్లారు. నగరి సారెలైన సరవళ్లను రాజా అనుచరులు అమ్మవారికి 12గంటలకు సమర్పించారు. దీంతో వెట్టివారు కుండలో వెలిగించిన గండర దీపాన్ని అమ్మవారికి చూపించి దీపం ఆరకుండా ఊరి పొలిమేరల్లోకి తీసుకెళ్లారు. అక్కడ అమ్మవారి బలి దున్నపోతును బలిచ్చి ఆ రక్తంతో పొలికుండల్లోని అన్నంతో కలిపి ఊరి పొలిమేరల్లో పొలి..పొలి అని అరుస్తూ చల్లారు. అనంతరం దీపాన్ని విరూప మండపానికి తీసుకెళ్లారు. దున్నపోతు రక్తంతో తడిచిన కత్తిని అమ్మవారికి చూపాక.. రాజాల ప్యాలెస్‌లో పూలతో అలంకరించిన ట్రక్కులో అమ్మవారి ప్రతిమను సాయంత్రం 4 గంటలకు భక్త జనసందోహం నడుమ ఊరేగించారు. శివాలయం వద్దకు ఊరేగింపు చేరుకోగా, అమ్మవారికి అలంకరించిన ఆభరణాలను తీసేశారు. అనంతరం కైవల్యానది మీదుగా మల్లయ్య తోట వద్ద ఏర్పాటు చేసిన విరూప మండపానికి అమ్మవారు చేరుకోగా, 7.35 గంటలకు ప్రతిమను విరూపం చేసే కార్యక్రమం ముగిసింది. అప్పటి వరకు గండర దీపం ఆరిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అమ్మవారి ప్రతిమ మట్టిని ఇంట ఉంచుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయని, తింటే రోగాలు దూరమవుతాయన్నది భక్తుల నమ్మకం. అందుకని మట్టి కోసం భక్తులు పోటీపడటంతో విరూప మండపం వద్ద కొంత ఉద్రిక్తత నెలకొంది.

ఈపీఎస్ ఉన్నంత వరకు
అన్నాడీఎంకేకు అధికారం దక్కదు
- టీటీవీ దినకరన్

పెరంబూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) అన్నాడీఎంకేకు ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతవరకు ఆ పార్టీకి అధికారం దక్కదని అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం (ఎంఎంకే) ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ శాపనార్థాలు పెట్టారు. మదురైలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. 'ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి ఒక అపురూపమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ విజయ రహస్యం పళనిస్వామి అని, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామే కొనసాగాలని ఆయన 100 ఏళ్ల జీవించాలని కోరుకున్నారు. ఆయన ప్రతిపక్ష నేతగా ఉంటే విజయం తమకు సులభమని ఉదయనిధి బహిరంగంగానే వ్యాఖ్యానించారు' అని గుర్తు చేశారు. డీఎంకేకు కూటమి పార్టీల బలం ఒక వైపు ఉన్నా, వారి విజయ రహస్యం మాత్రం పళనిస్వామేనని ఎద్దేవా చేశారు. ఈ విషయాన్ని జయలలిత అభిమానులు, అన్నాడీఎంకే ఐక్యంగా ఉండాలని కోరుకునే కార్యకర్తలు గ్రహించాలని కోరారు. స్వీయ లాభం, మోసం చేసే తత్వం ఉన్న పళనిస్వామి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శిగా ఉన్నంత కాలం ఆ పార్టీ అధికారం చేపట్టలేదనేది వాస్తవమని దినకరన్ తెలిపారు.